
# ఫస్ట్ ర్యాంక్

రాధా... రాధా... తలుపు కొడుతున్నాడు అరుణ్. ఐదు నిమిషాలకి తలుపు తెరచుకుంది. రాధ చాలా కోపంగా ఉంది. తరుణ్ ఒక మూల కూర్చుని ఏడుస్తున్నాడు. ఒక చేత్తో కళ్లు తుడుచుకుంటూ, మరో చేత్తో పుస్తకం తెరిచి పట్టుకుని వెక్కిళ్లు పెడుతున్నాడు. అరుణ్‌కి సీను అర్థమైపోయింది. ఈ రోజు తరుణ్‌కి స్కూల్లో ప్రోగ్రెస్ రిపోర్ట్ ఇచ్చి ఉంటారు.


ఏమీ గమనించనట్లే 'రాధా... కాఫీ ఇస్తావా' అని కేకపెట్టాడు. ఏ సమాధానం రాలేదు కానీ వంటింట్లో గిన్నెల శబ్దం వినపడింది. అంటే రాధ వంటింట్లోకి వెళ్లిందన్నమాట. తనకి కాఫీ



వస్తుంది అనుకుంటూ ఆ రోజు పేపర్లో తల దూర్చాడు. హెడ్‌లైన్స్ చూసి పేపర్ పక్కన పెట్టేసాడు.

వెక్కిళ్లు పెడుతున్న తరుణ్ వైపు చూశాడు. రాధకి రోజురోజుకీ మతిపోతున్నట్లుంది. వాడిని అదే కాంప్లెక్స్‌లో ఉండే, వాడి క్లాస్‌లోనే చదివే రమేష్‌తో పోల్చుకుని, వీడికి ర్యాంక్ రాలేదని గోలచేస్తుంది. తరుణ్ చదివేది థర్డ్‌క్లాస్. చూస్తుంటే కాంపిటీషన్ రమేష్, తరుణ్‌ల మధ్య కంటే వాళ్ల తల్లుల మధ్యేమో అనిపిస్తోంది. రాధా, తరుణ్ వాళ్ల అమ్మ కవిత ఎప్పుడైనా కలిస్తే, రాధ ఇన్‌ఫీరియారిటీ కాంప్లెక్స్‌తో చూడనట్లే వచ్చేస్తుంది. రాధకి ఎలా అర్ధమయ్యేలా చెప్పాలా అని ఆలోచిస్తున్నాడు.

తరుణ్‌ని చూసాడు. వెక్కి ళ్లు తగ్గాయిగానీ, తప్పు చేసినట్లు పుస్తకంలో తలపెట్టి అలాగే మూల కూర్చుండి పోయాడు. కొడుకుని దగ్గరకు రమ్మని పిలువబోయాడు. ఇంతలోనే కాఫీకప్పుతో వచ్చిన రాధ 'మీరు వాడి చదువు గురించి అసలు పట్టించుకోవడం లేదు. పైగా అతి గారాబం చేస్తున్నారు. రమేష్, తరుణ్ ఒకే క్లాస్ కదా? ఎప్పుడూ ఫస్ట్‌ర్యాంక్ రమేష్‌కే వస్తుంది' అని కోపంగా ఇంకా ఏమో అనబోతూంటే అరుణ్ రాధకి సైగ చేశాడు 'ఇంకేమి మాట్లాడవద్దని'. రాధ విసురుగా లోపలికెళ్లిపోయింది.



గొల్లమూడి పద్మావతి

అరుణ్ కొడుకుని దగ్గరకు పిలిచి, వాడితో కాసేపు కబుర్లు చెప్పి, ఏడుపు తగ్గిన తరువాత 'బాగా చదువుకోవాలమ్మా, లేకపోతే అమ్మకి కోపమొస్తుంది. అమ్మకు నీకు ఫస్ట్‌ర్యాంక్ రావాలని చాలా ఇష్టం. నీకు ఫస్ట్‌ర్యాంక్ రాలేదని కోపం వచ్చింది'.

తరుణ్ అమాయకంగా 'నేను అన్ని ఎగ్జామ్స్ బాగా రాసాను నాన్నగారూ, కానీ రమేష్‌కి మాథ్స్‌లో వందమార్కులు వచ్చాయి. ఈసారి నేను ఫస్ట్‌ర్యాంక్‌కి ట్రై చేస్తా' అన్నాడు.

'తరుణ్... అమ్మ దగ్గరకు వెళ్లి చెప్పమ్మా', అని తల్లిదగ్గరకు పంపాడు. వాడు రాధ దగ్గరకు వెళ్లి 'సారీ అమ్మా... ఈసారి బాగా చదివి ఫస్ట్‌ర్యాంకు తెచ్చుకుంటా'నని చెప్పి అక్కడి నుండి వచ్చేసాడు.

రాత్రి ఎనిమిది గంటలైంది. తరుణ్ ఏడ్చి అలసిపోయాడేమో త్వరగా నిద్రపోయాడు. రాధ యింకా ముభావంగానే ఉంది. అరుణ్ వెళ్లి ఆమె పక్కన కూర్చుని 'ఏమిటి రాధా... చిన్న పిల్లాడితో ఇలాగేనా ప్రవర్తించేది. పైగా నువ్వు చదువుకున్నదానివి. నీకు కూడా నేను చెప్పాలా?' అని ప్రారంభించబోయాడు.

రాధ లేచి బెడ్‌రూమ్‌లో కెళ్లిపోయింది. ఎందుకంటే హాల్లో అత్తగారు సీతమ్మ టీ.వీ. చూస్తూ కూర్చున్నారు. ఆమె ముందు ఈ డిస్కషన్ ఇష్టంలేక లోపలికెళ్లింది. సీతమ్మగారు పిల్లాడి పెంపకం, చదువుకోమని కోడలు వాడిని కట్టిపడేయటం చూసి ఒకసారి ఆమె అనుభవంతో ఏదో సలహా చెప్పబోయింది. రాధ నిష్కర్షగా

'పిల్లల విషయంలో మీరు పట్టించుకోకండి. అనవసరంగా మనిద్దరి మధ్యా తగాదా వస్తుం ద'ని చెప్పింది. అప్పటి నుండి ఆమె ఈ విష యాలేమీ పట్టించుకోకుండా, చూసీచూడనట్లు వూరుకుంటోంది. పిల్లవాడు చదువుకోకుండా ఖాళీగా ఉన్న సమయంలో వాడితో కాసేపు కాలక్షేపం చేస్తుంది.

అరుణ్ రాధ పక్కన కూర్చొని "రాధా... నీకు కొన్ని విషయాలు చెప్పాలనుకుంటున్నాను. కోపం తగ్గించుకొని అర్థం చేసుకో. తరుణ్‌కి, రమేష్‌కీ మార్కుల తేడా నాలుగు మార్కులు. తరుణేమీ మొద్దుకాదు కదా? ఏవో చిన్నచిన్న తప్పులు చేసి ఉంటాడు, అందువల్ల మార్కులు వచ్చినా, ప్రతిసారీ ర్యాంక్ రాలేదని వాడినిలా కోప్పడితే కొంతకాలానికి వాడు, ఎన్ని మార్కు లొచ్చినా ర్యాంక్ రాలేదని అమ్మతిడుతూనే ఉంటుందని, ఎటూ తిట్లు తప్పవు గనక అసలు చదువు మానేస్తే?... అప్పుడింకా బాధపడాలి. రాధా! నువ్వు కొన్ని విషయాలు గమనించాలి. తరుణ్, రమేష్ ఒకటే క్లాసయినా రమేష్ తరుణ్ కంటే వయసులో ఆరు నెలలు పెద్ద. పెరిగే పిల్లల్లో ఈ ఆరు నెలల వయసు తేడా కూడా శరీరం పెరుగుదలను, మానసిక వికాసంలోనూ చాలా ప్రభావం చూపుతుంది. ఆ తేడా మార్కుల రూపంలో కనిపిస్తుంది. హైస్కూల్ స్థాయికి వచ్చాక ఈ తేడా పెద్దగా కనిపించదు. ఎందు వల్లనంటే పిల్లల్లో పెరుగుదల మూడువంతులు పూర్తవుతుంది కనుక".

"కొంతమంది తల్లిదండ్రులు ఇంకొక రక మైన ప్రాబ్లంతో పిల్లల్ని బాధపెట్టి, తామూ బాధపడుతున్నారు. పిల్లలందరూ సమానంగా తెలివితేటలు కలిగి ఉండరు. వాళ్ల ఇంట్రస్ట్‌లు కూడా వేరుగా ఉంటాయి. ఈ తెలివితేటలు, ఇష్టాలూ గమనించి, వారిని చదివిస్తే ఆ రంగా లలో అభివృద్ధి చెంది, జీవితంలో రాణిస్తారు. తెలివితేటలు, కళలు అనేవి వంశపారంపర్యం గా పిల్లలకు తల్లిదండ్రుల నుండి సంక్రమిస్తా యి. అది తెలుసుకోకుండా తాము చదువురాని వారమని, తమ పిల్లలు బాగా చదవాలనీ అను కుంటారు. అనుకోవటంలో తప్పులేదు. కొంత మంది పిల్లలు పెద్దగా తెలివితేటలు లేకపో యినా చాలా కష్టపడి అనుకున్నది సాధిస్తారు".

"ఈ రోజుల్లో చూస్తున్నాం కదా మన చు ట్టూ... ప్రతి తల్లి, తండ్రీ వాళ్ల పిల్లలు డాక్టర్లు, ఇంజనీర్లు అయి, ఫారిన్ వెళ్లాలని... వాళ్లని బాధపెట్టి వీళ్లు బాధలు కొనితెచ్చుకుంటున్నారు. అందరూ ఇంజనీర్లు, డాక్టర్లే అయితే మిగిలిన రంగాలెలా అభివృద్ధి చెందుతాయి?"

"నేనేదో లెక్చరిచ్చానని అనుకోకుండా, నేను చెప్పిన వాటి గురించి సావకాశంగా ఆలో చించు. తరుణ్‌కి సబ్జెక్ట్ అంతా అర్థమయ్యేలా చదివించు. అలా చేస్తే అది వాడి భావి జీవి తంలో చాలా ఉపయోగపడుతుంది. ఈ వయ సులో వాడికంతా తెలిసినా రాయటంలో తప్పు లు చేసే అవకాశం ఉంది".

రాధలో కోపం చాలావరకూ తగ్గింది. భర్త చెప్పిన విషయాలను ఆలోచిస్తోంది. అరుణ్ నిద్రకుపక్రమించాడు. భర్త చెప్పిన విషయాలు సరియైనవిగానే అనిపించాయి. తను అనవ సరంగా పసి మనసును గాయపరిచానని బాధ పడింది.

రాధ నిద్రపోతున్న కొడుకు దగ్గరకు వెళ్లిం ది. వాడు నిద్రలో కూడా 'బాగా చదువుతా నమ్మా... ఫస్ట్‌ర్యాంక్ తెచ్చుకుంటానమ్మా' అని కలవరిస్తున్నాడు. రాధ చాలా బాధపడి వాడిని జరిపి, పక్కన పడుకుని వాడి తల నిమురుతూ నెమ్మదిగా నిద్రలోకి జారుకుంది. ●